**ప్రజల మాట ప్రగతి బాట**

# బాన్సువాడ నియోజకవర్గం





తాడ్కోల్ ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యురాలు పద్మ, బాన్సువాడ పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మోస్రా లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## పోచారాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలి



స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని బాన్సువాడ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న స్థానిక నాయకులు



నస్రుల్లాబాద్ మండలం అంకోల్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతూ ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ రూరల్/బాన్సువాడ/ బాన్సువాడ టౌన్/ నస్రుల్లాబాద్/మోస్రా(చందూర్)/కోటగిరి/వర్ని, నవంబర్ 3 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారాన్ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌నాయక్, రాజేశ్వర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బోర్లం, బుడ్మి సొసైటీ అధ్యక్షులు గంగారాం, సంగ్రాంనాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాన్సువాడలోని 19 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, శివ, యూనుస్, ఏఎంసీ డైరెక్టర్ ప్రతిమారెడ్డి, యువకులు పాల్గొన్నారు. బాన్సువాడలోని 11వ వార్డులో స్థానిక కౌన్సిలర్ లింగమేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ పట్టణ మహిళా అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్, హన్మాండ్లు, రాము, రాజు, శివ, గంగారాం, కార్యకర్తలు పాల్గొన్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని బాన్సువాడ నేక్ బీబీ దర్గా వద్ద బాన్సువాడ ప్రజాప్రతినిధులు ప్రత్యేక ప్రార్థనలను చేశారు. సీనియర్ నాయకులు మహ్మద్ ఎజాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజశేఖర్, నాయకులు శివ, లాయక్, రహీం, ఇసాక్, సాయిలు, ఆజాం, జాజేర్, తదితరులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలం అంకోల్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపీపీ పాల్త్య విఠల్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సాయిలు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాము, దుర్కి సర్పంచ్ శ్యామల, నాయకులు పాల్గొన్నారు. మోస్రాలో 81 బూత్‌లో, బూత్ లెవల్ కమిటీ ప్రచార కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ పోచారాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బూత్ లెవల్ కన్వీనర్ దేవేందర్, మైనారిటీ అధ్యక్షుడు షేక్ అలీం, యూసుఫ్, కలీమ్ పాల్గొన్నారు. కోటగిరి, ఎత్తొండలో ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేశారు. సర్పంచులు పత్తి లక్ష్మణ్, సిరిగిరి సాయిబాబా, అనిల్ కులకర్ణి, దయానంద్, విజయ్, సంగెం శ్రీనివాస్‌గౌడ్, శంకర్, ఎంపీటీసీ ఫారుక్, వెంకటేశ్, ఆనంద్, కిశోర్ తదితరులు ఉన్నారు. వర్ని మండలం హుమ్నాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు లీలా మోహన్, కాయతి నారాయణ పాల్గొన్నారు.

### నేడు బీర్కూర్ మండలంలో స్పీకర్ పోచారం ఎన్నికల ప్రచారం

బాన్సువాడ, నవంబర్ 3 : బాన్సువాడ నియోజక వర్గంలోని బీర్కూర్ మండలం నుంచి శనివారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ అనంతరం నేరుగా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో 12 గంటలకు ప్రచారం ప్రారంభిస్తారు. అక్కడి నుంచి బీర్కూర్ తండాతోపాటు మండలంలోని కిష్టాపూర్, చించోలి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.





కోటగిరిలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుమ్నాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడలోని ఆరో వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్

## నేడు పోచారం శ్రీనివాసరెడ్డి నామినేషన్

రుద్రూర్, నవంబర్ 3 : బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం నామినేషన్ వేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు. మండలంలోని చిక్కడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాసరెడ్డి నామినేషన్ వేయనున్న సందర్భంగా మండలంలోని నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లనున్నట్లు తెలిపారు. ఈ నెల 6న మండలంలో ప్రచారానికి వస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డికి ఘనస్వాగతం పలుకనున్నట్లు చెప్పారు. సమావేశంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, పార్టీ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, పార్టీ గ్రామాధ్యక్షుడు మోహన్, రైతుబంధు సమితి అధ్యక్షుడు సంగయ్య, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, హన్మంతు, శంకర్, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ లాల్‌మహ్మద్, గోపి, సాయిలు, శ్రీను పాల్గొన్నారు.

## మేమంతా స్పీకర్ శీనన్న వెంటే

- సంపూర్ణ మద్దతు తెలిపిన పలు కుల సంఘాల సభ్యులు
- ఏకగ్రీవ తీర్మానపత్రాల అందజేత



బాన్సువాడలో స్పీకర్‌కు తీర్మానపత్రాన్ని అందజేస్తున్న తిర్మలాపూర్ గ్రామ మాదిగ సంఘ సభ్యులు

బాన్సువాడ, నవంబర్ 3 : బాన్సువాడలోని స్పీకర్ స్వగృహంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని బాన్సువాడ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మాదిగ సామాజిక వర్గం సభ్యులు, కోటగిరికి చెందిన దేవాంగ కుల సంఘం సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మేమంతా స్పీకర్ పోచారం శీనన్న వెంటే నడుస్తామని తిర్మలాపూర్ మాదిగ సామాజిక వర్గం సభ్యులు, కోటగిరి గ్రామ దేవాంగకుల సంఘం సభ్యులు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని స్పీకర్‌కు అందజేశారు. నాయకులు మహ్మద్ ఎజాస్, తిర్మలాపూర్ సర్పంచ్ జిన్న రఘురామయ్య, ఎంపీటీసీ మల్లారెడ్డి, మాదిగ సంఘం సభ్యులు శంకర్, రమేశ్, లక్ష్మి, సవిత, తులశవ్వ, గంగారాం, మౌనిక, సంధ్య, రుక్మవ్వ, సాయికిరణ్‌తోపాటు కోటగిరి దేవాంగ కుల సభ్యులు గంగారాం, నాగభూషణం, రమేశ్, రాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



బాన్సువాడలో స్పీకర్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న కోటగిరికి చెందిన దేవాంగ కులస్తులు

## ప్రారంభమైన నామినేషన్ల పర్వం

### రిటర్నింగ్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు

బాన్సువాడ, నవంబర్ 3 : బాన్సువాడలో ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. శుక్రవారం నుంచి నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో బాన్సువాడ రిటర్నింగ్ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. నోడల్ అధికారి, బాన్సువాడ డీఎస్పీ జగన్నాథరెడ్డి పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రిటర్నింగ్ కార్యాలయానికి నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు మరో నలుగురు సహాయకులు మాత్రమే అనుమతిస్తారని రిటర్నింగ్ అధికారి, బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు తెలిపారు. శుక్రవారం బాన్సువాడలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

### జోరందుకున్న ధాన్యం కొనుగోళ్లు

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 3 : రైతులు పండించిన ధాన్యం చేతికి రావడంతో కొనుగోళ్లు జోరందుకున్నాయి. మండలంలోని బోర్లం, దేశాయిపేట్, బుడ్మి సొసైటీల ఆధ్వర్యంలో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సరిపడా గన్నీబ్యాగులను అందుబాటులో ఉంచారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల్లో రైస్‌మిల్లులకు తరలిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.

### నేడు బాన్సువాలో కబడ్డీ సెలక్షన్స్

బాన్సువాడ, నవంబర్ 3 : బాన్సువాడలోని కోనా బాన్సువాడ జడ్పీహెచ్ఎస్‌లో ఉదయం 10 గంటలకు అండర్-14, 17 బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి ఎస్‌జీఎఫ్ వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీం సభ్యులు బోనాఫైడ్‌తో హాజరుకావాలని సూచించారు. ఉదయం పది గంటల తర్వాత వచ్చిన వారిని అనుమతించమని తెలిపారు.